




పనుల పరిశీలన

అలంపూర్ ఆలయ మరమ్మతు పనులను ఏఎస్‌ఐ అధికారులు పరిశీలించారు.

వివరాలు 8లో ▸

గరిష్టం/కనిష్టం
36.6 /18.6

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటూ అప్పుడప్పుడూ మేఘావృతమవుతుంది. మధ్యాహ్నం ఎండ ప్రభావం అధికంగా ఉంటుంది.

న్యూస్‌రీల్

పీయూలో మానవహారం



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకుగాను బుధవారం పాలమూరు యూనివర్సిటీలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ అర్జున్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గాలెన్న, శివకుమార్‌సింగ్ పాల్గొన్నారు.

పదవి అనుభవించి.. పార్టీ మారుతారా?

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా స్వర్ణసుధాకర్‌రెడ్డి ఐదేళ్లు పదవి అనుభవించి, ఇప్పుడు పార్టీ మారుతారా అని జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య ప్రశ్నించారు. బుధవారం జెడ్పీ కార్యాలయ ఆవరణలో జెడ్పీటీసీలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు నెలలైతే పదవీ కాలం ముగుస్తుందని.. ఇప్పుడు పార్టీ మారి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన ఆమెకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ క్యాబినెట్ ర్యాంక్ ఉన్న జెడ్పీ చైర్‌పర్సన్ పదవి ఇచ్చి గౌరవించారని చెప్పారు. గౌరవం ఇచ్చిన పార్టీని మారడం సరి కాదన్నారు. వెంటనే జెడ్పీ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో జెడ్పీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, విజయ్‌భాస్కర్, మోహన్‌నాయక్, నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

24న కవి సమ్మేళనం

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 24న తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజామైనొద్దీన్, కొప్పోలు యాదయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, వక్తలుగా అధ్యాపకురాలు సుభాషిణి, ఫోరం అధ్యక్షుడు జగపతిరావు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మన్యంకొండ హుండీ లెక్కింపు

మహబూబ్‌నగర్ రూరల్: మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో హుండీని లెక్కించగా.. రూ. 53,76,062 ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజు, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వీణధారి, ఉత్సవ కమిటీ సభ్యులు మోహన్‌రెడ్డి, వెంకటాచారి, శంకర్, శ్రావణ్‌కుమార్, బాలరాజు, సురేందర్, వనజ, సుధా, అలివేలు, మంగమ్మ పాల్గొన్నారు.



పోరు రసవత్తరం..

రాజుకున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ వ్యూహ ప్రతివ్యూహాలు
- గెలుపే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్ ముమ్మరం
- హస్తంలోకి భారీ ఎత్తున చేరికలు
- ఇప్పటికే నాగర్‌కర్నూల్, గద్వాల, మక్తల్ మున్సిపాలిటీల్లో వలసలు
- తాజాగా మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ కూడా..
- ఈ నెల 28న పోలింగ్.. ఏప్రిల్ 2న కౌంటింగ్



సాక్షి, నాగర్‌కర్నూల్: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ హోరాహోరీ పోరు సాగిస్తున్నాయి. ఇప్పటికే ఈ స్థానంలో ఎన్నిక కోసం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. ఈనెల 28న ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. వచ్చే నెల రెండో తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎక్స్‌అఫీషియో మెంబర్ల (14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు)తో కలిపి మొత్తం 1,439 మంది ఓటర్లు ఉన్నారు. సంఖ్యాపరంగా మెజార్టీ సంఖ్యలో తమకే ఉన్నారని.. గెలుపు తమదేనని బీఆర్‌ఎస్ ధీమా వ్యక్తం చేస్తుండగా, బీఆర్‌ఎస్‌పై ఆ పార్టీలోని ప్రజాప్రతినిధుల్లోనే వ్యతిరేకత వ్యక్తమవుతోందని. ఇది తమకు కలిసి వస్తుందని కాంగ్రెస్ అంతే ధీమాగా ఉంది. ఈ మేరకు రూపొందించుకున్న వ్యూహాలకనుగుణంగా గెలుపే లక్ష్యంగా ఇదివరకు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగిన ముఖ్య నేతలు నియోజకవర్గాల వారీగా వేగంగా పావులు కదుపుతున్నారు.

కాంగ్రెస్‌లోకి వలసలు..

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు చెందిన ఏడుగురు కౌన్సిలర్లు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌తో పాటు మరో 16 మంది బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు సైతం హస్తం గూటికి చేరారు. ఇంకా బీఆర్‌ఎస్ నుంచి మరో ముగ్గురు, బీజేపీ నుంచి ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ బాటలో పయనిస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. అలంపూర్ మున్సిపాలిటీలోనూ పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయనే గుసగుసలు విన్పిస్తున్నాయి. నడిగడ్డ ప్రాంతంలోనే మరికొందరు జెడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు సైతం అదే బాటలో పయనిస్తున్నట్లు తెలుస్తోంది. మక్తల్‌లో సైతం ఇప్పటికే కాంగ్రెస్‌లోకి వలసల పరంపర సాగుతోంది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి అనూహ్యంగా బుధవారం బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం హాట్ టాపిక్‌గా మారింది. మహబూబ్‌నగర్ పురపాలిక పీఠాన్ని ఇటీవలే కాంగ్రెస్ కై వసం చేసుకుంది. తాజాగా జెడ్పీ చైర్‌పర్సన్ చేయి అందుకున్న పక్షంలో త్వరలో మరికొంత మంది జెడ్పీటీసీ సభ్యులు ఆ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఆపరేషన్ ఆకర్ష్ ముమ్మరం..

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బీఆర్‌ఎస్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి యువ పారిశ్రామికవేత్త, మన్నె జీవన్‌రెడ్డి బరిలో ఉన్నారు. స్వతంత్రంగా పోటీ చేస్తున్న సుదర్శన్‌గౌడ్ ప్రభావం నామమాత్రమే. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 900కు పైగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్ల బలం తమ పార్టీకి ఉందని బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌గెలుపుపై ధీమాగా ఉన్నారు. అయితే ఇదే స్థానంపై కాంగ్రెస్ సైతం గెలుపు ఆశలు పెట్టుకుంది. ఇందుకనుగుణంగా వ్యూహాలకు పదునుపెడుతూ వడివడిగా అడుగులు వేస్తోంది. కొద్ది రోజులుగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్‌లోని కౌన్సిలర్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు గాలం వేసి తమ పార్టీలోకి చేర్చుకోవడంపై దృష్టిపెట్టినట్లు ఇటీవల చోటుచేసుకుంటున్న చేరికలు స్పష్టం చేస్తున్నాయి.

గద్వాలపై జూపల్లి ఫోకస్..

జోగులాంబ గద్వాల జిల్లాలోని బీఆర్‌ఎస్ నేతలు, కౌన్సిలర్లను చేర్చుకోవడంపై మంత్రి జూపల్లి ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. మంత్రి జూపల్లి కృష్ణారావు వర్సెస్ ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి అన్నట్లుగా.. ఒకనాటి గురుశిష్యుల మధ్య పోరు ప్రారంభమైనట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. బీఆర్‌ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు మంత్రి జూపల్లి, తదితర నేతలు వ్యూహాలను రచిస్తున్నారు. మరోవైపు తమ పార్టీ కేడర్‌ను, ముఖ్యమైన నేతలను కాపాడుకునేందుకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సైతం ప్రయత్నాలను సాగిస్తున్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతి వ్యూహాలతో కదం తొక్కుతుండగా.. మరో వారం రోజుల్లో జరిగే ఉప ఎన్నికలో ఎవరిని విజయం వరిస్తుందనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.



హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి తదితరులు

సొంత గూటికి జెడ్పీ చైర్‌పర్సన్

మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి బీఆర్‌ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. బుధవారం ఆమె కుమారుడు సతీష్‌చంద్రతో హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లిన ఆమె కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో హస్తం తీర్థం పుచ్చుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమెతో పాటు దేవరకద్రకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కొండ శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరికొందరు కాంగ్రెస్‌లో చేరారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తరఫున అమరచింత నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన స్వర్ణసుధాకర్‌రెడ్డి.. 2009లో దేవరకద్ర నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత బీఆర్‌ఎస్(టీఆర్‌ఎస్)లో చేరారు. 2019లో భూత్పూర్ మండలం నుంచి జెడ్పీటీసీ సభ్యురాలిగా గెలిచి.. జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇప్పుడు తిరిగి సొంతగూటికి చేరుకున్నారు.

ఘాటు తగ్గిన ఉల్లి

- గరిష్టంగా రూ.1,350, కనిష్టంగా రూ.900 పలికిన ధరలు



ఉల్లి కుప్పలతో కిక్కిరిసిన దేవరకద్ర మార్కెట్

దేవరకద్ర: దేవరకద్ర మార్కెట్‌లో బుధవారం జరిగిన బహిరంగ వేలంలో ఉల్లి ధర మరింత తగ్గింది. మార్కెట్‌కు దాదాపు 10 వేల బస్తాల ఉల్లి అమ్మకానికి రావడంతో ఎక్కడ చూసినా.. ఉల్లి కుప్పలే కనిపించాయి. రైతులు తీసుకొచ్చిన ఉల్లిని పూర్తి స్థాయిలో వ్యాపారులు కొనలేక చేతులెత్తేశారు. ఉదయం, మధ్యాహ్నం కొంతసేపు వేలం జరిగినా.. తర్వాత కొనేవారు లేక వేలం నిలిచిపోయింది. నాణ్యతలో నంబర్ వన్‌గా ఉన్న ఉల్లిని కొందరు రైతులు నేరుగా అమ్మకాలు సాగించారు. భారీగా వస్తున్న దిగుబడులకు అనుగుణంగా మార్కెట్‌లో వ్యాపారం లేకపోవడంతో ధరలు తగ్గిపోతున్నాయని కొందరు వ్యాపారులు అంటున్నారు.

సరాసరి రూ. 200 తగ్గిన ధర..

దేవరకద్ర మార్కెట్‌లో ఉల్లి ధరలు సరాసరి రూ. 200 వరకు తగ్గాయి. నాణ్యమైన ఉల్లి క్వింటాకు గరిష్టంగా రూ. 1350 ధర రాగా.. రెండో రకం ఉల్లికి కనిష్టంగా రూ. 900 ధర పలికింది. గత వారం కంటే ప్రస్తుతం రూ. 200 వరకు ధర తగ్గింది. 45 కేజీల ఉల్లి బస్తా గరిష్టంగా రూ. 700, కనిష్టంగా రూ. 450 వరకు విక్రయించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు పెద్ద మొత్తంలో ఉల్లిని కొనుగోలుచేసి, వాహనాలలో తరలించారు. మార్కెట్‌లో ఉల్లి వ్యాపారం జోరుగా సాగడంతో, సాయంత్రం వరకు సందడిగా కనిపించింది.

వేలం లేకుండానే ఎక్కువ ధర..

వేలం లేకుండా కొందరు రైతులు నేరుగా విక్రయించడం వల్ల ధరలు కొంత వరకు పెరిగాయి. గరిష్టంగా రూ.1,500, కనిష్టంగా రూ. 1,400 వరకు క్వింటాల్ ఉల్లి ధరను నిర్ణయించి, బస్తా ఉల్లిని రూ. 700 నుంచి రూ. 750 వరకు విక్రయించారు. ఉల్లి నాణ్యతలో నంబర్ వన్‌గా ఉండటంతో వినియోగదారులు ఎక్కువగా కొనుగోలుచేశారు.

సీఎంఓ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

- దివ్యాంగురాలి స్వగ్రామానికి వచ్చి ఆధార్ నమోదు
- అప్పటికప్పుడు స్థానిక ధ్రువపత్రం అందజేసిన తహసీల్దార్
- 'సాక్షి'కి కృతజ్ఞతలు చెప్పిన లక్ష్మి కుటుంబసభ్యులు



దివ్యాంగురాలు లక్ష్మికి ఆధార్ నమోదు చేస్తున్న అధికారి

సాక్షి ఎఫెక్ట్..

కోస్గి: నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని మాసాయపల్లికి చెందిన దివ్యాంగురాలు లక్ష్మికి ఆధార్ కార్డు జారీకి అధికార యంత్రాంగం కదిలివచ్చింది. ఆధార్ లేక ప్రభుత్వ పథకాలకు నోచుకోవడం లేదని ఈనెల 19న 'సాక్షి'లో ప్రచురితమైన 'దివ్యాంగురాలి దీనగాథ' కథనానికి సీఎంఓ అధికారులు స్పందించిన విషయం విదితమే. వారి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు బుధవారం లక్ష్మి స్వగ్రామం మాసాయపల్లికి వచ్చి, ఆధార్ నమోదు ప్రక్రియ చేపట్టారు. ఆధార్ నమోదుకు స్థానిక ధ్రువపత్రం కావాల్సి ఉండటంతో, తహసీల్దార్ శ్రీనివాసులు అప్పటికప్పుడు గ్రామంలో పంచనామా నిర్వహించి.. ఆన్‌లైన్‌లో స్థానిక ధ్రువపత్రంతో పాటు ఓటరు గుర్తింపు కార్డును జారీచేశారు. దీంతో దివ్యాంగురాలు లక్ష్మికి ఆధార్ నమోదు ప్రక్రియను చేపట్టారు. ఇంతకాలం తమను ఎవరూ పట్టించుకోలేదని.. ఇప్పుడు ఏకంగా ఇంటి వద్దకు వచ్చి, ఆధార్ నమోదు చేయడంతో బాధితుల సంతోషానికి అవధుల్లేవు. తనకు దివ్యాంగ పింఛన్ లేదా వితంతు పింఛన్ అందించి, ఆదుకోవాలని బాధితురాలు లక్ష్మి వేడుకుంటుంది. తమ సమస్యను వెలుగులోకి తెచ్చిన 'సాక్షి' దినపత్రికకు బాధిత కుటుంబంతో పాటు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఉపఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న కలెక్టర్ జి.రవినాయక్

మహబూబ్‌నగర్ న్యూటౌన్: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల నియోజకవర్గ పరిధిలో 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ ఎంపీడీఓ ఆఫీస్, కొడంగల్ ఎంపీడీఓ, నారాయణపేట ఎంపీడీఓ, వనపర్తి ఆర్డీఓ మీటింగ్‌హాల్, జోగుళాంబ గద్వాల జెడ్పీ మీటింగ్ హాల్, కొల్లాపూర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల రూం నం.5, నాగర్‌కర్నూల్ బాలుర ఉన్నత పాఠశాల, అచ్చంపేట బాలికల ఉన్నత పాఠశాల, కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, షాద్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 28న ఉదయం 8నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని.. గుర్తింపు కార్డు లేదా ఎన్నికల సంఘం సూచించిన 12 ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూయించి ఓటు వేయాలని సూచించారు. ఈనెల 27న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్‌తో పోలింగ్ సామగ్రి తరలించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు, వీడియోగ్రఫీ నిర్వహించి, కంట్రోల్ రూం నుంచి మానిటరింగ్ చేయనున్నట్లు వివరించారు.

- ఎమ్మెల్సీ ఎన్నిక విధానంపై కలెక్టర్ వివరిస్తూ.. ప్రాధాన్యత ప్రకారం అభ్యర్థికి ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, ఏజెంట్లకు గుర్తింపుకార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పార్టీలు, అభ్యర్థులు విధిగా పాటించాలని.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. చెల్లుబాటు కాని బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల పోస్టర్లు, కరపత్రాల ప్రచురణ ప్రొఫార్మ గురించి వివరించారు. పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల జాబితా ఇవ్వాలని ఆయా పార్టీల ప్రతినిధులకు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి, ఏజెంట్ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ వినోద్‌కుమార్, అభ్యర్థి తరఫు ప్రతినిధి రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా బీజేపీ విజయాన్ని ఆపలేరు



చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి సన్నిధిలో డీకే అరుణ, బీజేపీ నాయకులు

దేవరకద్ర: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎవరెన్ని కుట్రలు చేసినా బీజేపీ విజయాన్ని ఆపలేరని మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లో బుధవారం తమ ఇంటి దేవుడు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం మొదలైందని.. ఆ గాలికి కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు కొట్టుకుపోవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బీజేపీతోనే ప్రజారంజక పాలన కొనసాగుతుందన్న నమ్మకం అందరిలో ఉందన్నారు. హిందువుల ఆకాంక్ష మేరకు అయోధ్య రామమందిరం నిర్మించి, బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేసిన ధర్మరక్షకుడు ప్రధాని నరేంద్రమోదీ అని కొనియాడారు. దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం మోదీ మళ్లీ ప్రధాని కావాలన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ కార్యవర్గ సభ్యుడు తల్లోజు ఆచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఇన్‌చార్జి ప్రశాంత్‌రెడ్డి, కృష్ణంరాజు, దేవన్న, నాగిరెడ్డి పాల్గొన్నారు.

వనపర్తి నుంచి అక్రమంగా విద్యుత్ సామగ్రి తరలింపు

- డీసీటీఓ తనిఖీల్లో రాయికల్ టోల్‌ప్లాజా వద్ద పట్టుబడిన వాహనం
- ఎలాంటి పత్రాలు లేకపోవడంతో రాజాపూర్ ఠాణాకు తరలింపు
- రూ.లక్షల విలువజేసే సామగ్రి అర్ధరాత్రి వేళ తరలింపుపై అనుమానాలెన్నో..
- జిల్లా విద్యుత్‌శాఖ అధికారుల్లో గుబులు
- వాహనం విడిచిపెట్టాలని సిఫారసులు?

లోగుట్టు ఏమిటో..?



రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విద్యుత్ సామగ్రితో పట్టుబడిన వాహనం

వనపర్తి/రాజాపూర్: అక్రమార్జనకు అలవాటు పడిన పలువురు విద్యుత్‌శాఖ అధికారుల అవినీతి కంపు గుప్పుమంటోంది. రూ.లక్షల విలువజేసే విద్యుత్ సామగ్రిని మంగళవారం అర్ధరాత్రి హైదరాబాద్ వైపు తీసుకెళ్తున్న ఓ లారీ రాయికల్ టోల్‌ప్లాజా వద్ద డీసీటీఓ అధికారుల తనిఖీల్లో పట్టుబడింది. ఎలాంటి పత్రాలు లేకపోవటంతో ఎక్కడి నుంచి వస్తున్నావని డ్రైవర్‌ను అడిగితే.. వనపర్తి నుంచి అని సమాధానం చెప్పడం.. టీ నోట్, ఎక్కడ కొనుగోలు చేశారనే జీఎస్టీతో కూడిన బిల్లులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించిన అధికారులు వాహనాన్ని రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బుధవారం సాయంత్రం వరకు అధికారులెవరూ సంబంధిత పత్రాలు తీసుకురాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. విద్యుత్‌శాఖ అధికారులు సామగ్రిని ఎక్కడికి తరలించాలన్నా.. ఆ శాఖ వాహనంలోనే తీసుకెళ్తారు. ఒకవేళ ప్రైవేట్ వాహనంలో తీసుకెళ్తే.. టీ-నోట్(ట్రాన్స్‌పోర్ట్ నోట్) పత్రాలను తప్పకుండా వాహనం వెంట పంపిస్తారు. అర్ధరాత్రి వేళ సామగ్రిని తరలించాల్సిన అవసరం ఉండదని.. పక్కాగా బ్లాక్ మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకునేందుకు కొందరు అధికారులు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై అక్రమ రవాణాకు పాల్పడి ఉంటారన్న ఆరోపణలు స్థానికంగా గుప్పుమంటున్నాయి.

- సాధారణంగా సామగ్రి హైదరాబాద్ ప్రధాన స్టోర్ నుంచి జిల్లాల్లోని ట్రాన్స్‌కో, టీఎస్ఎస్‌పీడీసీఎల్‌కు వస్తాయి. కానీ ఇందుకు విరుద్ధంగా హైదరాబాద్‌కు ఎందుకు తరలిస్తున్నారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అధికారులు మాత్రం ఆ సామగ్రి తమది కాదంటే తమది కాదని తేల్చి చెబుతున్నారు. ఈ విషయంపై విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ జరిపితే చాలా విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయి. మరో పదిరోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున స్టోర్‌లో రికార్డుల్లో ఉండాల్సిన సామగ్రి కంటే ఎక్కువ ఉంటే తనిఖీల్లో బయటపడుతుందనే భయంతో ఇలా అర్ధరాత్రి హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నం చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా పట్టుబడిన లారీని వదిలిపెట్టమని పలువురు అధికారులు, మరికొందరు వ్యక్తులు అధికారులను కోరినట్లు తెలుస్తోంది.

మా విభాగానికి సంబంధించినది కాదు..

నాలుగైదు రోజులుగా మా విభాగం నుంచి ఎలాంటి సామగ్రిని బయటకు పంపించలేదు. మంగళవారం అర్ధరాత్రి పట్టుబడిన లారీలోని సామగ్రికి మాకు ఎలాంటి సంబంధం లేదు.

– నాగేంద్రకుమార్, ఎస్ఈ, ఎస్‌పీడీసీఎల్

మాది కూడా కాదు..

డీసీటీఓ తనిఖీల్లో పట్టుబడిన సామగ్రి మా విభాగానికి చెందినది కాదు. మేము ఎప్పుడు పంపించినా.. మా వాహనంలోనే పంపిస్తాం. ఒకవేళ ప్రైవేట్ వాహనంలో తరలించినా అందుకు సంబంధించిన పత్రాలు ఇచ్చి పంపిస్తాం.

– రవి, ఏడీ, ట్రాన్స్‌కో విభాగం


సాధారణ తనిఖీల్లో పట్టుబడింది..

రోజువారీ సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఓ లారీని తనిఖీ చేశాం. అందులోని సామగ్రి ఏమిటీ.. సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించాం. సంబంధితశాఖ అధికారులు సరైన పత్రాలు చూపిస్తే వదిలేస్తాం. లేదంటే అందులోని సామగ్రి విలువ ఆధారంగా జరిమానా చెల్లించాల్సిందే.

– మురళి, డీసీటీఓ, జడ్చర్ల

నేటినుంచి రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

- 26వ తేదీ వరకు కొనసాగింపు
- రేపు కల్యాణం.. 24న రథోత్సవం
- ఏర్పాట్లు చేస్తున్న ఆలయ నిర్వాహకులు



అడ్డాకుల: మండలంలోని కందూర్ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి 26వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇందుకుగాను నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాలు 26న ముగిసినా జాతర మాత్రం ఏప్రిల్ 17న శ్రీరామనవమి వరకు కొనసాగనుంది. కల్పవృక్షాలు కాశీలో, ఇక్కడి రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయి.

కల్పవృక్షాలే ప్రత్యేకత..

11వ శతాబ్దంలో కాకతీయుల వంశానికి చెందిన ప్రతాపరుద్రుడు ఈ స్థల మహిమకు ముగ్ధుడై ఇక్కడ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్రలో ఉంది. తెలుగు ప్రాంతాన్ని ఏకీకృతం చేయడానికి రాణి రుద్రమదేవి పానగల్, ఖిల్లాలపై యుద్ధం చేయడానికి వచ్చినప్పుడు ఇక్కడే ఉండి వ్యూహరచన చేసినట్లు పూర్వీకులు చెబుతున్నారు. అయితే ఈ ఆలయం నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ 27 కల్పవృక్షాలే ఉండటం ప్రత్యేకం. ఆకాశంలో ఉండే 27 నక్షత్రాలకు ప్రతీకగా ఆలయం పక్కన ఉన్న కోనేరు చుట్టూ 27 కల్పవృక్షాలే ఉన్నాయి. అందుకే కందూర్‌కు వెళ్తే కాశీకి వెళ్లినంత పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం.

కార్యక్రమాల వివరాలు..

- 21న భూతబలి, యాగశాల ప్రవేశం, అంకురార్పణం, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం
- 22న పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణం
- 23న స్వామివారి ప్రభోత్సవం
- 24న అర్ధరాత్రి రథోత్సవం (తేరు)
- 25న గవ్యాన్తం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, వృషభ వాహనసేవ
- 26న రుద్రహోమం, మహా పూర్ణాహుతి, త్రిశూల స్నానం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఈఓ రాజేశ్వరశర్మ తెలిపారు. మరుసటి రోజు నుంచి మొదలయ్యే జాతర ఏప్రిల్ 17న జరిగే శ్రీరామనవమితో ముగియనుంది.

క్లుప్తంగా

డివైడర్‌ను బైక్ ఢీకొని వ్యక్తి మృతి

కోస్గి: బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దూర్ మండలం పల్లెర్ల పంచాయతీ అనుబంధ గ్రామం మోత్కులకుంటకు చెందిన పెద్ద మైపాల్(39) తన భార్య లక్ష్మితో కలిసి ఈ నెల 19న మంగళవారం పోలేపల్లి ఎల్లమ్మ ఆలయానికి వచ్చాడు. అక్కడ నుంచి అత్తగారి గ్రామం భక్తిమళ్లకు వెళ్లారు. భార్యను అక్కడే వదిలి ద్విచక్ర వాహనంపై అదేరోజు అర్ధరాత్రి స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో పట్టణ శివారులో ఉన్న రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళ్తున్న కొందరు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ బాలయ్య తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒడిశా వాసి మృతి

మక్తల్: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒడిశా వాసి మృతి చెందిన ఘటన మండలంలోని రామసముద్రం గ్రామ చెరువు వద్ద బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రామసముద్రం వద్ద ఇటుక బట్టి యజమాని వెంకటేశ్వర్ వద్ద పనిచేసేందుకు ఒడిశా నుంచి రుకుందమాజీ (70) తన భార్య, పిల్లలతో మూడు నెలల క్రితం వచ్చారు. బుధవారం ఉదయం రామసముద్రం చెరువు వద్ద స్నానం కోసం వెళ్తున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. రోడ్డుపై వెళ్తున్న వారు గమనించి ఇటుక బట్టి యాజమానికి సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన రుకుందమాజీని చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించారు. అంతలోపే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటపై మృతుడి భార్య గున్నతిమాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

తెలకపల్లి: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఎస్‌ఐ నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని పెద్ద చెరువు పొలాల్లో కంప చెట్ల మధ్యన గుర్తు తెలియని 45 ఏళ్ల పురుషుడి మృతదేహం గుర్తించినట్లు చెప్పారు. బుధవారం సాయంత్రం గ్రామస్తుల సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. చెరువు కంపచెట్ల మధ్య మూడు రోజుల క్రితం వ్యక్తి మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉందన్నారు. మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఎవరికైనా గుర్తు తెలిస్తే 8712657715, 8812657711 నంబర్లుకు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ తెలిపారు.

మత్స్యకారుల వాగ్వాదం



నాగర్‌కర్నూల్ రూరల్: మండలంలోని గుడిపల్లి రిజర్వాయర్‌పై తమకే హక్కు ఉందని రెండు గ్రామాల మత్స్యకారులు వాగ్వాదానికి దిగిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నర్సాపల్లికి చెందిన మత్స్యకారులు బుధవారం చేపలు పట్టేందుకు గుడిపల్లి రిజర్వాయర్‌లోకి దిగారు. విషయం తెలుసుకున్న గుడిపల్లి మత్స్యకారులు రిజర్వాయర్ వద్దకు చేరుకొని చేపలు పట్టే హక్కు తమకే ఉందంటూ వాగ్వాదానికి దిగారు. మాటా మాట పెరిగి ఘర్షణ పడ్డారు. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ పోలీసులు రిజర్వాయర్ వద్దకు చేరుకొని ఇరు గ్రామాల మత్స్యకారులను సముదాయించి అక్కడి నుంచి పంపించారు.

ఆలయ మరమ్మతు పనులు పరిశీలన



ఏఎస్‌ఐ అధికారులతో మాట్లాడుతున్న ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు

జోగుళాంబ శక్తిపీఠం: అలంపూర్ నవబ్రహ్మ ఆలయాల్లో ఒకటైన బాలబ్రహ్మేశ్వర స్వామివారి ఆలయంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను బుధవారం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుంచి కన్సర్వేషన్ అసిస్టెంట్ అధికారులు నవీన్, రాజేశ్వరి, కృష్ణచైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ముందుగా కుమారబ్రహ్మ, అర్కబ్రహ్మ, వీరబ్రహ్మ, విశ్వబ్రహ్మ ఆలయాల దగ్గర నుంచి డ్రెయినేజీ నీరు వెళ్లే మార్గం, నదిలో డంపింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. అనంతరం బాలబ్రహ్మేశ్వర ఆలయంలో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్లు మాట్లాడారు. గణపతి, వీరభద్ర స్వామి, నవగ్రహాల వద్ద అభిషేకం చేసినప్పుడు నీరు వెళ్లేందుకు పైప్‌లైన్ సిస్టమ్ చేసుకునేందుకు అనుమతులు కోరగా.. ఎర్ర ఇసుక రాత్రి గోడలు అడ్డంగా ఉన్నాయని, ఈ క్రమంలో వాటిని పగలకొట్టడం కుదరదని, అక్కడే చిన్న గుంత ఏర్పాటు చేసుకుని నీరు ఎప్పటికప్పుడు ఎత్తిపోసేలా ఏర్పాటు చేసుకోవాలని ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించారు. అదే విధంగా ప్రధాన ఆలయం ముందు నంది మండపం వద్ద 1940–1950 మధ్యలో అదనపు నిర్మాణాలు చేపట్టి నిర్మించిన మండపం కారణంగా బాలబ్రహ్మేశ్వర ఆలయంను భక్తులు గుర్తించలేక పోతున్నారని ఆలయ పూర్వవైభవం, పూర్వపు నిర్మాణ శైలి కనిపించేందుకు తర్వాత కాలంలో నిర్మించిన మండపాన్ని తొలగించాలని కోరగా.. ఈ విషయాన్ని ఏఎస్‌ఐ సూపరింటెండెంట్‌తో ముఖాముఖి మాట్లాడాలని ఇందుకోసం పాలక మండలి, ఆలయ ఈఓ హైదరాబాద్ రావాలని ఆహ్వానించారు.

21న హుండీ లెక్కింపు..

జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు ఉంటుందని ఆలయ ఈఓ పురేందర్‌కుమార్ తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ కమిటీ సభ్యులతో పాటుగా ఆలయ ఉద్యోగులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఆలయ ఈఓ సూచించారు.

అసలు హత్యకు గురైంది ఎవరు?

- ఈ నెల 13న మైలారం శివారులో మహిళ మృతదేహం లభ్యం
- తమ కుటుంబసభ్యురాలే అని గుర్తించిన రెండు వేర్వేరు కుటుంబాలు
- గత నెల 19న రేణుక, ఈ నెల 15న అలివేల అదృశ్యమైనట్లు కేసులు నమోదు
- హంతకులు పట్టుబడితేనే అసలు విషయం బయటపడేది?

బల్మూర్: నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ సమీపంలోని అచ్చంపేట ప్రధాన రహదారి మైలారం శివారులో ఈనెల 13న ముళ్ల పొదలో మహిళ మృతదేహం లభ్యమైంది. హత్యకు గురైన మహిళ తమ వ్యక్తేనని నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలోని ఎండబెట్లకు చెందిన వారు 15న పోలీసులను ఆశ్రయించారు. ఆ దిశగా వివరాలు సేకరించి విచారణ చేస్తూ ఇద్దరిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించినా కేసు పురోగతి సాధించలేదు. హత్యకు గురైన మహిళ ఎండబెట్లకు చెందిన రేణుక(40)గా ఆమె భర్త కొన్నేళ్ల క్రితం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా మరోపక్క ఇదే కేసులో తెలకపల్లి మండలంలోని పెద్దపల్లికి చెందిన వారు హత్యకు గురైన మహిళ తమ బంధువు గౌని అలివేల (38) అని హత్యకు గురైన మహిళ మృతదేహంపై ధరించిన దుస్తులు, చెప్పులు ఆమెవేనని వారు పోలీసులను బుధవారం ఆశ్రయించారు. దీంతో ఈ కేసు మిస్టరీగా మారింది. ఇదిలా ఉండగా ఎండబెట్లకు చెందిన రేణుక గత నెల 17 నుంచి ఆచూకీ లేకపోవడంతో బంధువుల ఫిర్యాదుతో అదే నెల 19న నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. కానీ కేసు నమోదైన 23 రోజుల తర్వాత బల్మూర్ వద్ద మహిళ హత్య వెలుగు చూడగా ఆమె తమ బంధువేని కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. ఇన్ని రోజుల వ్యవధిలో ఆమె ఎక్కడున్నదనేది దర్యాప్తులో తేలాల్సి ఉంది. కానీ బుధవారం పెద్దపల్లికి చెందిన వారు హత్యకు గురైన మహిళ తమ వ్యక్తేనని ఆమె ఒంటిపై సుమారు 8తులాల బంగారం ఉండేదని, ఆమె ఆనవాలు, చెప్పులు గుర్తుపట్టినట్లు విలేకరులతో తెలిపారు. మృతురాలు ఈనెల 9 నుంచి కనిపించకపోవడంతో 15న తెలకపల్లి పోలీసుస్టేషన్‌లో మిస్సింగ్ కేసు పెట్టినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా అలివేల ఈనెల 9న బల్మూర్‌లోని ఓ శుభకార్యానికి వంటలు చేసేందుకు మరో వ్యక్తితో కలిసి వచ్చి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. హతురాలికి పెద్దపల్లికి చెందిన ఓ యువకుడితో వివాహేతర సంబంధం ఉందని, అతను వారం రోజుల నుంచి గ్రామంలో కనిపించకుండా పోయాడని కూడా వారు అతనిపై అనుమానం వ్యక్తం చేశారు.

ఘటనా స్థలంలో మేకల కాపరుల కంటపడిన జంట..

బల్మూర్ సమీపంలోని అచ్చంపేట రహదారి పక్కన ఉన్న ముళ్లపొదల్లో హత్యకు గురైన మహిళతో పాటు మరో వ్యక్తి ఈనెల 9న కలిసి ఉండటం మేకల కాపరులకు కనిపించినట్లు చెబుతున్నారు. హత్య జరిగిన రోజు సాయంత్రం మినీట్రాలీ ఆటోలో వారు ముళ్ల పొదల్లోకి వచ్చి చాలా సమయం అక్కడే ఉన్నారని, ఆటోలో పాత ఇనుప సామాను ఉన్నట్లు కాపరుల ద్వారా తెలిసింది. అంటే హత్యలో ఓకే వ్యక్తి పాల్గొని ఉంటాడని, మద్యం మత్తులో మహిళ కాళ్లు చేతులు కట్టివేసి బండరాతితో తలపై మోది హత్య చేసి బంగారం దోచుకుని ఉడాయించాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కేసులో రెండు గ్రామాలకు చెందిన వారు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులు పట్టుబడితేనే దర్యాప్తులో నిజాలు నిగ్గు తేలే అవకాశం ఉంది.

చెంచుల జీవనశైలి, అటవీ ఉత్పత్తులపై అధ్యయనం



చెంచులతో సమావేశమైన సభ్యులు

మన్ననూర్: అమ్రాబాద్ మండలం సార్లపల్లిలో ఎన్ఐఆర్‌డీ బృందం పీఆర్ అధికారులు అటవీ ఉత్పత్తులు, ఫలసాయం సేకరణపై బుధవారం చెంచులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణకు చెందిన 26 మంది సభ్యులు పీఆర్ అధికారుల సమక్షంలో చెంచులతో మాట్లాడారు. వీరు ఐదు గ్రూపులుగా ఏర్పడి విడివిడిగా చెంచులతో ఇష్టాగోష్టిగా మాట్లాడి అటవీ ఫల సాయం సేకరణలో వచ్చే సమస్యలతో పాటు లబ్ధి, ఐటీడీఏ, అటవీశాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చెంచులు అటవీ ప్రాంతం నుంచి సేకరిస్తున్న తేనె, కుంకుడు కాయలు, గడ్డలు, చీపుర్లు, చిల్లగింజలు, ఇసముష్టి గింజలు తదితర అటవీ ఫలసాయం సేకరణ, మార్కెటింగ్‌లో జరిగే పరిణామాలపై వారు చర్చించారు. అదేవిధంగా చెంచులకు అడవిపై రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి వివరించారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి సంక్షేమ ఫలాల సద్వినియోగం, చెంచు విద్యార్థులకు విద్యాపరంగా ఎలాంటి సహకారం అందుతుందనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సార్లపల్లి గ్రామస్తులతో పాటు కుడిచింతలబైలు చెందిన 70 మంది చెంచులు పాల్గొన్నారు. అంతకుముందు మన్ననూర్‌లోని జీసీసీ కార్యాలయాన్ని సందర్శించిన సభ్యులు చెంచులు సేకరించి విక్రయించే అటవీ ఉత్పత్తులను పరిశీలించారు. అదేవిధంగా అటవీ ఉత్పత్తులతో తయారు చేసే తేనె, సబ్బులు, షాంపో వంటి సరుకుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సభ్యులకు చెంచుల సాంప్రదాయ నృత్యాలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్‌లాల్, జీసీసీ మేనేజర్ సంతోష్ కుమార్, జయరాజ్, డీపీఓ లక్ష్మయ్య, ఐకేపీ మల్లేష్, ఐసీడీఎస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో మార్పు రావాలి



సెమినార్‌లో మాట్లాడుతున్న వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్

కల్వకుర్తి టౌన్: ప్రస్తుత నవీకరణ సమాజానికి అణుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకుని విద్యావ్యవస్థలో మార్పు రావాలని పాలమూరు యూనివర్సిటీ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ మాడల్ డిగ్రీ కళాశాలలో నూతన జాతీయ విద్యావిధానంపై ఐసీఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు నిర్వహించే సెమినార్‌లో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. విద్యావిధానంలో సమూలంగా మార్పులు వస్తే వాటిని విద్యార్థులకు అర్థవంతంగా తీర్చిదిద్ది చదివేలా అందించాలని అన్నారు. ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో ఆవిష్కరణలు, లాభాలు, నష్టాలపై చర్చించారు. అదేవిధంగా రీసెర్చ్ స్కాలర్స్ వారి అనుభవాలను, విద్యావిధానంలో మార్పులపై ఇచ్చే సలహాలు, సూచనలను తమ సంస్థ స్వీకరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐసీఎస్ఎస్ఆర్ మాజీ డైరెక్టర్ చెన్నబసవయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శార్వాణి, ప్రిన్సిపాల్స్, రీసెర్చ్ స్కాలర్స్, పలువురు యువజన సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

లోన్ ఇప్పిస్తానంటూ మోసం

జడ్చర్ల: బ్యాంకు లోన్ ఇప్పిస్తానంటూ మోసం చేసిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాచారంలో నివాసం ఉంటున్న నెయ్యల రాజుకు రెండేళ్ల క్రితం బ్యాంకులో రుణం కోసం వెళ్తున్న సమయంలో అరుణ్‌రాజు పరిచయం అయ్యాడు. లోన్ ఇప్పించడంలో సహకరించాడు. ఇటీవల మరోసారి రాజు తీసుకున్న లోన్‌ను ఎక్కువ చేయించి ఇప్పిస్తానని నమ్మబలికి మూడు నెలల ఈఎంఐలకు సంబంధించి రూ.1,27,281 తన ఖాతాలో జమ చేయించుకున్నాడు. తదుపరి లోన్ ఇప్పించకుండా మొహం చాటేశాడు. దీంతో రాజు ఫిర్యాదు మేరకు అరుణ్ రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పట్టపగలు కారులో వచ్చి చోరీ

- వెంబడించి ఓ దొంగను పట్టుకున్న స్థానికులు
- పరారైన మరో ఇద్దరు

కోస్గి: ఓ ఇంట్లోకి పట్టపగలు దొంగలు చొరబడి చోరీ చేయగా, స్థానికులు వెంబడించి పట్టుకున్న ఘటన పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికుల కథనం మేరకు పట్టణ శివారులోని దౌల్తాబాద్ రోడ్డులో నివాసం ఉంటూ కొడంగల్ మార్కెట్ యార్డు చెక్‌పోస్టులో విధులు నిర్వహించే వెంకటేష్ కూతురుకు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో కుటుంబ సభ్యులు నారాయణపేటలో ఉంటున్నారు. వెంకటేష్ మాత్రం కోస్గి నుంచి రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఎప్పటిలాగే ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లాడు. ఉదయం 11గంటల సమయంలో కారులో వచ్చిన ముగ్గురు ఇంటి ప్రహరీ దూకి చొరబడ్డారు. ఇంట్లో నగదు, బంగారం తీసుకుని బయటకు వస్తున్న క్రమంలో గుర్తించిన సమీప ఇంటి వ్యక్తి ఎవరని అడిగే క్రమంలో పారిపోయేందుకు ప్రయత్నించగా గట్టిగా అరవడంతో సమీపంలో ఉన్న వారందరూ అప్రమత్తమయ్యారు. దొంగలను వెంబడించడంతో ఇద్దరు కారులో పారిపోయారు. మిగిలిన దొంగను కొందరు యువకులు వెంట తరిమి ఎట్టకేలకు చెన్నారం రోడ్డులో పట్టుకున్నారు. పట్టుబడిన దొంగకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇంటి యజమానికి సమాచారం ఇచ్చారు. ఉద్యోగం చేసుకునే తన పిల్లలు జమ చేసుకున్న రూ.1.90 లక్షల నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. పోలీసులు మాత్రం పట్టుబడిన దొంగ వద్ద రూ.1.20 లక్షలు ఉన్నట్లు సమాచారం ఇచ్చారని బాధితుడు వెంకటేష్ తెలిపారు. కాగా కారులో వచ్చిన దొంగల ముఠా పట్టపగలు చోరీకి పాల్పడిన ఘటన పట్టణంలో చర్చనీయాంశమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్ గౌడ్ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఇద్దరి బలవన్మరణం

భూత్పూర్: మండలంలోని పాత మొల్గర చెందిన బోయ రాజు (36) బుధవారం చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. బోయ రాజు తరుచూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబం పోషించడం భారంగా మారడంతో భార్య వరలక్ష్మితో గొడవ పడేవాడు. రాజు తండ్రి ఆంజనేయులు ప్రతి రోజు గొడవపడటం ఎందుకని మందలించాడు. దీంతో మనస్తాపానికి గురై గ్రామ సమీపంలోని తన వ్యవసాయ పొలంలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని రాజు తన సోదరుడు మైబుకు ఫోన్ చేసి చెప్పాడు. మైబు అందుబాటులో లేకపోవడంతో మిత్రులకు విషయం తెలిపాడు. వారు వెళ్లి చూడగా, అప్పటికే చెట్టుకు వేలాడుతూ కన్పించా డు. భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

అమ్రాబాద్‌లో మరో యువకుడు..



స్వామి (ఫైల్)

అమ్రాబాద్: ఉరేసుకొని యువకుడు బలవన్మరణం చెందిన ఘటన బుధవారం వెలుగుచూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పదర మండలం వంకేశ్వరం చెందిన ఎల్కచేను నీలమ్మ, నాగయ్య దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడైన స్వామి(26) బుధవారం ఉదయం తమ వ్యవసాయ పొలంలో టేకు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పరిసర పొలాల వారు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల మనస్థాపంతో స్వామి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని గ్రామస్తులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని అమ్రాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మద్యానికి బానిసై యువకుడు..



మురళీకృష్ణ (ఫైల్)

గోపాల్‌పేట: ఉరేసుకుని యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని నర్సింగాయపల్లిలో బుధవారం తెల్లవారుజామున వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. నర్సింగాయపల్లికి చెందిన కొండమ్మ, వెంకటయ్యల కుమారుడు మురళీకృష్ణ (26) మద్యానికి బానిసయ్యాడు. ఇటీవల కుటుంబ కలహాలు సైతం ప్రారంభమయ్యాయి. మంగళవారం సాయంత్రం బయటికి వెళ్లి మురళీకృష్ణ తిరిగి ఇంటికి రాలేదు. బుధవారం ఉదయం వారి పొలం వద్ద చెట్టుకు ఉరేసుకోగా, చుట్టు పక్కలవారు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. ఇదే విషయం గోపాల్‌పేట ఎస్‌ఐ హరిప్రసాద్‌ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

లైంగికదాడికి యత్నించిన వ్యక్తికి జైలుశిక్ష

అమరచింత: ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తికి జైలు శిక్ష పడినట్లు ఎస్‌ఐ నరేష్‌కుమార్ బుధవారం తెలిపారు. 2018లో మండలానికి చెందిన బోయ ద్యావర్ల మహేష్ ఓ మహిళను ఇంట్లో ఎవరూ లేని సమయంలో చొరబడి లైంగికిదాడికి యత్నించాడు. దీంతో మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి ఎస్‌ఐ రామస్వామి కేసు నమోదు చేసి విచారించారు. ఈ కేసు విచారణలో ఏఎస్‌ఐ జమీరుద్దీన్, కోర్టు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, ప్రస్తుత కోర్టు హెడ్‌కానిస్టేబుల్ బలరాజ్ పూర్తి స్థాయి నివేదికను కోర్టుకు సమర్పించారు. ఈ ఘటనపై విచారించి ఆత్మకూరు మున్సిఫ్ మేజిస్ట్రేట్ నాలుగు నెలల జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు తీర్పు ఇచ్చినట్లు ఎస్‌ఐ తెలిపారు.

జూనియర్, సీనియర్ విద్యార్థుల ఘర్షణ

- విచారణ చేసి సస్పెండ్ చేసిన ఆర్‌సీఓ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌సీఓ

కొత్తకోట రూరల్: వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ సమీపంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల(వీపనగండ్ల)లో జూనియర్ విద్యార్థులపై(8వ తరగతి) సీనియర్ విద్యార్థులు(9వ తరగతి) దాడి చేయగా జూనియర్ విద్యార్థులకు గాయాలయ్యాయి. కొంతకాలంగా పాఠశాలలో సీనియర్లు జూనియర్ విద్యార్థులను భయపెడుతూ పనులు చేయిస్తుండేవారని, వినని వారిపై కర్రలతో దాడి చేస్తున్నారని జూనియర్లు వాపోతున్నారు. విద్యార్థులపై దాడి విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి అది కాస్త విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసింది. దీంతో తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని ప్రిన్సిపాల్ దయాకర్‌ను నిలదీశారు. మీరు ఉండగా విద్యార్థులపై ఎలా దాడి చేస్తారని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం పాఠశాలకు రీజినల్ కో ఆర్డినేటర్ విద్యులత చేరుకుని సీనియర్, జూనియర్ విద్యార్థులను వేర్వేరుగా విచారించి దాడికి పాల్పడిన నలుగురు సీనియర్ విద్యార్థులను 10రోజుల పాటు పాఠశాల నుంచి సస్పెండ్ చేశారు.

పునరావృతం కాకుండా చూస్తాం

పాఠశాలలో ఇలాంటి ఘటనలు అప్పుడప్పుడు జరుగుతుంటాయి. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు విద్యార్థులు గొడవలు పడకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేసి ఎప్పటికప్పుడు పాఠశాలలను పర్యవేక్షణ చేస్తామని రీజినల్ కో ఆర్డినేటర్ విద్యులత అన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.త

– విద్యులత, ఆర్‌సీఓ, మహబూబ్‌నగర్

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **NAVEEN KUMAR REDDY H.NO:6-56, MODALLAGUDA VILLAGE OF NANDIGAMA MANDAL, RANGA REDDY DISTRICT TELANGANA STATE-509217**

Name of political party : **Bharat Rashtra Samithi**
(Independent candidates should write "Independent here)

Name of Election : **BYE-ELECTION TO TELANGANA STATE LEGISLATIVE COUNCIL FROM MAHABUBNAGAR LOCAL AUTHORITIES CONSTITUENCY-2024**

"Name of Constituency : **MAHABUBNAGAR LOCAL AUTHORITIES**

1 . **NAVEEN KUMAR REDDY**, (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending criminal cases

No. Sl.	Name of Court	Case No. & Dated	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:164/2024 PS Nandigama, RangaReddy District	Pending	U/S 504 and 506 Insult intended to provoke criminal breach of peace, Criminal intimidation
2.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:151/2023 PS Nandigama, RangaReddy District	Pending	U/S 141,448,323,147r/w149 IPC Assembly of 5 or more people is considered as unlawful assembly. House tres- pass, voluntarily caus- ing hurt, rioting, if an offence be committed by any member of an unlawful assembly
3.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:116/2022 PS Nandigama, RangaReddy District	Pending	U/S 307,504 r/w 34 IPC and 3(i)(r)(s), 3(v) SC ST POA Act Attempt to murder, insult intended to pro- voke breach of peace and SC/ST POA Act.
4.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:242/2021 PS Nandigama, RangaReddy District	Pending	U/S 447 504,506 r/w 3(i)(r)(f) of SC/ST POA Act. Criminal trespass, Criminal intimidation, Special Act of SC/ST
5.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:226/2021 PS Nandigama, RangaReddy District	Pending	U/S 447 427 IPC Criminal trespass, damage
6.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:97/2021 PS Nandigama, RangaReddy District	Pending	U/S 447,427 506 r/w 34 IPC Criminal trespass, Mischef, Criminal intimidation
7.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:177/2020 PS Nandigama, RangaReddy District	Pending	U/S 447,427,506 IPC Criminal trespass damage
8.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:148/2020 PS Nandigama, RangaReddy District	Pending	U/S 447,427 r/w 34 IPC and Section 3(1)(f) of SC/ST POA Act Criminal trespass, mischief, Special Act of SC/ST
9.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:79/2019 PS Nandigama, RangaReddy District	Pending	U/S 107 Cr.P.C. Security for keeping the peace in other cases, likely to com- mit breach of peace or public tranquility
10.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:17/2019 PS Nandigama, RangaReddy District	Pending	U/S 447,427, IPC3(1)(f)(g) of SC/ST POA Act Criminal trespass, criminal intimidation, SC/ST Special Act
11.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:382/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 419, 420, 468, 471, 340 and 506 r/w 34 IPC Cheating by person, cheating, For- gery for the purpose of cheating using as genuine a forged doc- ument which is known to be forged wrongfully confine any person, criminal intimidation
12.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:320/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 341,506 r/w 34 IPC and section 3 of SC/ST POA Act Cheating, Criminal intimidation, SC/ST POA Act
13.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:319/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420,447,323,506 r/w 34 IPCCheating, Criminal tres- pass, voluntarily causing hurt, criminal intimidation.
14.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:281/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420, 506 r/w 34 IPC and 386 IPC Cheating, crimi- nal trespass, criminal in- timidation extortion by putting a person in a fear of death or grievous hurt
15.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:280/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420,506 r/w 34 IPC Cheating Criminal intimidation
16.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:279/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 447, 341,427,506 r/w 34 IPC Criminal trespass, wrongfully restraining any person, mischief
17.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:256/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420,506 r/w 34 IPC and section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating, Criminal trespass, criminal intimidation, SC/ST Special Act
18.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:254/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420,506 r/w 34 IPC Cheating, Criminal Intimidation
19.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:253/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420,506 r/w 34 IPC and Section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating, Criminal trespass criminal intimidation, SC/ST Special Act
20.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:252/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420,506 r/w 34 IPC and section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating, criminal trespass, criminal intimidation SC/ST Special Act
21.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:249/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/s 420IPC Cheating
22.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:248/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 341,506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation, mischief
23.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:246/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420,447,506 IPC Cheating, Criminal trespass Criminal intimidation
24.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:245/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S. 341,506 IPC Wrongfully restrain- ing any person, criminal intimidation
25.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:244/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 341,427, 506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation, mischief
26.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:243/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 341,506 r/w 34 IPC Wrongfully re- straining any person, criminal intimidation
27.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:232/2017 PS Nandigama, RangaReddy District	Pending	U/S 420 IPC Cheating
28.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:103/2016 PS Kothur now, at PS Nandigama, RangaReddy District	Pending	U/S 447,427,504,506 r/w 109 IPC Criminal trespass, mischief, insult in- tended to provoke breach of the peace, criminal intimidation
29.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:50/2016 PS Kothur now, at PS Nandigama, RangaReddy District	Pending	U/S 447,323,506 r/w 34 IPC Mischief, voluntarily causing hurt, criminal intimidation
30.	Hon'ble Prl.J.F.C.M Shadnagar	Crime No:128/2012 PS Kothur now, at PS Nandigama, RangaReddy District	Pending	U/S 447,427 IPC Criminal trespass mischief.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Dates (s) of orders (s)	Description of offence (s) & Punishment Imposed	Maximum Punishment Imposed
-	- NA -	- NA -	- NA -

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.